# ప్రేమపాశం

—పింగలి పద్మ



విజయ బాల్కనీలో నిలబడి రోడ్డు మీదికి చూస్తోంది

ఆమె ముఖంలో ఆనందమో, నిరాశో తెలియని భావం నీడలా తారట్లాడుతోంది

చక్కటి సాయం సమయం రివ్వున వీచే చల్లటిగాలికి చెట్లు హాయిగా తలలూపుతున్నాయి వాతావరణం ఆహ్లాదంగా ఉంది

రోడ్డుమీద ఆ కాలనీలో పిల్లలందరూ చేరి, రకరకాల ఆటలు ఆడుకుంటున్నారు కొందరు ఫుట్‌బాల్ ఆడుతున్నారు కొంచెం పెద్దపిల్లలు చెక్కముక్కల్ని తెచ్చి వికెట్స్‌గా పెట్టి క్రికెట్ ఆడుకుంటే, మరీ చిన్న పిల్లలు దూరంగా కూర్చొని కుతూహలంగా గమనిస్తున్నారు

వాళ్లందరినీ చూస్తూనే విజయ ఆలోచనల్లోకి జారిపోయింది



ఈ ప్రపంచంలో పిల్లల్ని ఎంతో గారాబంగా పెంచే వాళ్లని ఎందరినో చూసింది కానీ అమ్మ లాంటి వాళ్లు కనీసం కోటికి ఒక్కరు కూడా ఉండరేమో!

ఆవిడ చూపే ఆ పిచ్చి ప్రేమకు సంతోషించాలో, ఏడవాలో అర్థం కాదు!

'నువ్వింకా చిన్నపిల్లవి పిల్లాడిని పెంచటం నీకేం వస్తుంది, నీ ముఖం!' అంటూ తనని గడ్డిపోచలా తీసిపారేసింది

తను నిజంగా చిన్నపిల్లే కావచ్చు తనకి త్వరగా పెళ్లయింది పెళ్లయిన ఏడాదికే పుట్టాడు, తన చిన్నారి దిలీపు!

వాడిని చూసి తనకంటే తన తల్లే ఎక్కువ సంబరపడింది వాడు తన దగ్గర పాలు తాగే సమయంలో తప్ప మళ్లీ తనని ముట్టుకోనిచ్చేది కాదు

వాడికి నీళ్లుపోసి, బట్టలు వేయడం దగ్గర నుండీ, వాడి అన్నిపనులూ అమ్మే చూసేది

వాడి పట్ల అమ్మ చూపే ప్రేమ చూస్తుంటే తన హృదయం ద్రవించిపోయేది అమ్మకి తను ఒక్కగానొక్కకూతురు ఎన్నిసార్లో గర్భం పోయి చివరికి తను దక్కిందట తన తర్వాత అల్సర్ లేచి, అమ్మకి గర్భ సంచీ తీసి వేయవలసి వచ్చిందట దాంతో అమ్మకి పిల్లల మీది ఆశ తీరనేలేదు

అమ్మకి తనంటేనే అపురూపం అలాంటిది మనుమడి మీద వెర్రి మమకారం చూపిస్తే అందులో ఆశ్చర్యం ఏముంది? గుండ్రటి కళ్లు, ఉంగరాల జుట్టుతో 'అమూల్ బేబీ'లా ఉండే బంగారు తండ్రిని ఎలా వదిలి ఉండగలదు?

బాబు పుట్టి ఆరునెలలు గడిచిపోయాయి

కలకత్తా నుండి మధూ 'ఇంక వచ్చేయండి' అంటూ ఉత్తరాలు గుప్పించసాగాడు

చూస్తూ చూస్తూ అమ్మ నుండి బాబుని ఎలా విడదీసి తీసుకుపోవాలా అని తను మధనపడ సాగింది

అనుకున్నంతా అయింది

ఒకరోజు అమ్మ అంది—

'మీ ఆయన రమ్మని ప్రాశారుగా నువ్వు వెళ్ళు బాబుని నేను చూసుకుంటా'

ఆ మాటకి తన గుండెలో బాంబు పడ్డట్లయింది

'విజ్జీ! పెళ్ళయి ఏడాదేగా అయింది ఇద్దరూ చిలకా గోరింకల్లాగా సరదాగా తిరగండి మధ్యలో వీడెందుకు!?''

తను గదిలోకి వెళ్ళి నిశ్శబ్దంగా ఏడ్చింది తన బాబు—తన చిన్నారి దిలీపుని చూడకుండా తను ఎలా ఉండగలదు?

వాడిమీద చేయి వేస్తేనే గానీ తనకు నిద్ర పట్టదు వాడి ఆట పాటలు చూడకపోతే తనకి క్షణం తోచదు వాడి ముద్దు ముఖంలోకే తదేకంగా చూస్తూ రోజులు నిముషాలుగా గడిపేయగలదు

అమ్మ దృష్టికి తనింకా చిన్న పిల్లలాగానే కన్పిస్తోందేమో కానీ ఈనాడు తనుకూడా ఒక తల్లే

అమ్మ బాబు మీద పెంచుకొన్న విపరీతమైన అనురాగాన్ని తను కాదనలేదు అలా అని బాబుమీది ప్రేమని చంపుకొని తను ఎడబాటుని సహించనూలేదు

ఎలా అయితేనేం, చివరికి అమ్మే గెలిచింది

నవమాసాలూ మోసి బాబునీ, బాబుతో బాటు తను పెంచుకున్న కలలూ, మధురమైన ఆశలతో సహా అన్నింటినీ అమ్మ చేతిలో పెట్టేసి తను వట్టి చేతులతోనే కలకత్తా చేరుకుంది

రైలు దిగగానే తనను చూసి నవ్వుతూ అన్నాడు మధూ "మీ అమ్మ బాబుని పంపదని నేనెప్పుడో ఊహించాను"

తను నవ్వలేదు నిరాశగా ముఖం ప్రక్కకి తిప్పుకుంది

ఆ రాత్రి తనకి ఎందుకో బాగా ఏడుపు వచ్చింది మధూ గుండెలలో తల పెట్టుకొని వెక్కి వెక్కి ఏడ్చింది

''పిచ్చిదానా ! మీ అమ్మ పెద్దావిడ పిల్లల మీద మమకారం ఇంకా చావలేదు కొన్ని రోజులుపోతే ఆవిడే వాడితో విసిగిపోయి నీ దగ్గరకి పంపించేస్తుంది ''

మధూ తనని ఓదారుస్తూ అన్నాడు

ఆ రాత్రే కాదు ఎన్నో రాత్రులు తనకి నిద్రపట్టేది కాదు చేతులూ, కాళ్ళూ ముడుచుకొని తన గుండెల్లో ఒదిగిపోయి వెచ్చగా నిద్రించవలసిన తన బాబు లేని ఖాళీ స్థలం తనను వెక్కిరిస్తూ ఉండేది

ఒకరోజు ప్రక్క ఇంటి ఆవిడ వచ్చింది, 'మీ బాబేడీ' అంటూ

తను చెప్పింది

'ఎంత అదృష్టవంతులండీ మీరు ! మా ఇద్దరు పిల్లలూ నన్ను ఒకటే సతాయిస్తారు మా అమ్మగానీ, అత్తగారుగానీ కనీసం ఒక్క నెల రోజులు ఉంచుకుంటాం పంపమని పొరబాటున కూడా అనరనుకోండి !' అందావిడ విజయ అదృష్టానికి అబ్బురపడుతూ

ఆవిడకి మొదట పాప ఆ తర్వాత దిలీపు వయస్సువాడే బాబు

బాబుని చూడగానే విజయకి దిలీపు గుర్తుకువచ్చాడు తన దిలీపు కూడా ఈపాటికి ప్రాకుతూ ఉంటాడు బహుశా

బాబుని ఆత్రంగా ఎత్తుకొని గుండెలకు హత్తుకుంది విజయ బాబు మెత్తగా, దూదిలాగా ఉన్నాడు బూరెల్లా ఉన్న బుగ్గల్ని గట్టిగా ముద్దుపెట్టుకుంది

'ఈ వెధవ మరీ ఏడిపిస్తాడనుకోండి వీడితో నాకు అస్సలు పనికాదు కనీసం స్నానం చేయడానికి కూడా కుదరదు ' అంది ఆవిడ తన బాబుని మురిపెంగా చూసుకుంటూ

'మీరు పని చేసుకునే సమయంలో బాబుని నాకిచ్చేయండి నేను చూసుకుంటాను పని కాగానే తీసుకువెళ్ళండి' అంది విజయ

'ఎందుకండీ, మీకుమాత్రం ఇంట్లో పన్లుండవా ?' అంది ఆవిడ మొహమాటంగా

'ఫరవాలేదండీ బాబుని నేను చూసుకుంటాను ' అంది విజయ ఆశగా చూస్తూ

ప్రక్కింటావిడ విజయ ముఖం చూస్తూ కాదనలేక, సరేనంది

అది మొదలు విజయకి ప్రక్కింటి బాబుతో కాలక్షేపం మొదలయింది

పెందలాడే లేచి పనులన్నీ పూర్తిచేసుకొని, తనే ప్రక్కవాళ్ళ యింటికి వెళ్ళి బాబుని తెచ్చుకునేది

వాడికి ఆకలేస్తే పాలు తనే పట్టేది బాబు చాలా చలాకీగా ఉంటాడు

చక్కిలిగింతలు పెడితే నోరంతా తెరిచి పెద్దగా శబ్దం చేస్తూ నవ్వేవాడు పాకడం బాగా వచ్చేసింది

దూరంగా బొమ్మలు పెట్టేది విజయ వాడు వాటికోసం పాకుతూ దగ్గరికి రాగానే, బొమ్మలు తీసి ఇంకా దూరంగా పెట్టేసేది అలా వాడిని చాలాసేపు ఏడిపించి, చివరికి బొమ్మలిచ్చి, వాడు ఆడుకుంటూంటే చూపి ఆనందించేది

సాయంత్రం ఆఫీసు నుండి మధూ ఇంటికి రాగానే ఆ రోజు బాబు ఆటపాటల గురించి పరవశంగా చెప్పేది విజయ

'బాగానే ఉంది వీడితో నీకు కాలక్షేపం' అంటూ నవ్వేవాడు మధూ

అలా కొన్ని రోజులు బాగానే గడిచాయి తన పిల్లాడు ఎంతసేపూ ప్రక్కవాళ్ళ ఇంట్లో గడపటం ఇష్టం లేదో ఏమో, ఒకరోజు ప్రక్క ఇంటావిడ, ''ఎంతసేపూ బాబుని వాళ్ళ ఇంట్లో ఉంచుతావేం, వాళ్ళకి మాత్రం వేరే పనిలేదా అని మా వారు కేకలేస్తున్నారండీ'' అంది ముఖం గంటు పెట్టుకొని

'అయ్యో ! ఫరవాలేదండి !?' అంది విజయ మనస్సు కష్టపెట్టుకుంటూ

ఒకసారి బాబుకి విపరీతమైన జ్వరం, విరోచనాలూ, వాంతులూ మొదలయ్యాయి

విజయ బాబుని చూడడానికి వెళితే, 'మీ యింట్లో మీరేం పెట్టారో ఏమోనండీ, బాబుకి ఒకటే విరోచనాలు దేవుడి దయవల్ల వీడి రోగం తగ్గితే, బాబుని ఎవరిళ్ళకీ పొరబాటున కూడా పంపను' అంది ప్రక్కింటావిడ ఖండితంగా

అనుకోని అపవాదుకి విజయ ముఖం ఎఱ్ఱగా కందిపోయింది, కళ్ళలో గిఱ్ఱున నీళ్ళు తిరిగాయి

'మీ బాబుకి నేనేమీ పెట్టలేదండీ నేను కూడా ఒక పిల్లవాడికి తల్లినే ఆ సంగతి మర్చిపోకండి' అంటూ విసురుగా బయటికి వచ్చేసింది

'ఆ– మంచి తల్లివే ఏనాడైనా పిల్లాడిని పెంచితేకదా తెలిసేది' వెనుకనుండి ఆవిడ విసురు విజయ చెవిని తాకనే తాకింది

విజయ ఇంట్లోకి వచ్చి, మంచంపై వాలిపోయి, వెక్కి వెక్కి ఏడవసాగింది

తన దిలీపు తన దగ్గరే ఉంటే, అసలు ఇటువంటి బాధే ఉండేది కాదు గదా తనకి ?

ఈ ప్రపంచంలో ఎంతమంది కనటం లేదు? తనలాంటి చిక్కు ఎవరికైనా వస్తుందా?


అందరు తల్లులకీ బిడ్డలమీద ప్రేమ ఉంటుంది కూతురి పొత్తిళ్ళలోని బిడ్డలను లాక్కొని, కూతురి కడుపు మీద తన్నడం ఎటువంటి మమకారం ?


''అమ్మా, అమ్మా ! ప్లీజ్ ! నా బాబుని నాకు ఇచ్చెయ్యవూ ?'' విజయ మనస్సు ఆక్రోశించసాగింది

అమ్మకి దిలీపంటే ఎంత ప్రేమో, తనకీ అమ్మంటే అంతే ప్రేమ తనని ఎంత గారాబంగా పెంచింది ఒక్కగానొక్క కూతురని తనని పువ్వులలో పెట్టి పెంచింది ఆ అమ్మ మనసు తనకు తెలుసు అటువంటి అమ్మ మనస్సు నొప్పించి, తన బాబుని తను ఎలా తెచ్చుకుంటుంది ?

అలా అని, వాడు లేకుండా బ్రతకడం తనకీ దుర్భరమే !

సాయంత్రమయేసరికి, ఇంకా నడకకూడా సరిగ్గా రాని దిలీపు వయస్సు పిల్లల్ని వాళ్ళ తల్లిదండ్రులు రెండు వైపులా చేయి పట్టుకొని






# ప్రేమపాశం

నడిపిస్తూ, నడక నేర్పించడానికి ప్రయత్ని స్తూంటే, వాళ్ళని చూస్తే తన హృదయం ఎవరో పిండేసినట్లుగా అవుతుంది.

విజయ అలా మంచంమీద పడుకొని ఎంత సేపు ఏడ్చిందో ఆమెకే తెలియదు.

ఎవరో తలుపు తట్టిన శబ్దం అయి లేచి, తలుపు తీసింది. ఎదురుగా, మధూ !

'అరె ! అప్పుడే సాయంత్రం అయి పోయిందా?' అనుకుంది విజయ. విజయ వాలకం చూసిన మధూ కలవరపడ్డాడు.

'విజ్జీ ! ఏమయింది ? అలా ఉన్నావేం ?' అంటూ కంగారుగా అడిగాడు. విజయ ఏడుస్తూ ప్రొద్దున్న జరిగిన సంఘటన చెప్పింది.

''ఇంకొకరి పిల్లలమీద ఆశలు పెంచు కోవటం తప్పు విజయా, ఇలా జరుగుతుందని నేనెప్పుడో ఊహించాను.''

మధూ విజయని ఓదారుస్తూ అన్నాడు.

''ఇలా చూడు. మీ అమ్మ ఉత్తరం వ్రాసింది. దిలీపు ఫొటోలు పంపింది చూడు.''

మధూ ఒక కవరు తీసి చూపిస్తూ అన్నాడు.

విజయ ఆత్రంగా కవరు విప్పి చూసింది.

తన దిలీపు — అబ్బ ! ఎంత ఆరోగ్యంగా, అందంగా ఉన్నాడో! రకరకాల పోజుల్లో ఫొటోలు తీయించింది అమ్మ.

ఒంటిమీద బట్టలులేకుండా బకీటులో నిలబడి స్నానం చేస్తున్నట్లు, బొమ్మలతో ఆడు కుంటూ, వాళ్ళ అమ్మమ్మని ముద్దుపెట్టు కుంటూ, అమ్మ గుర్రంలా వంగొని ఉంటే ఆవిడమీద కూర్చొని స్వారీ చేస్తున్నట్లూ —

రకరకాల పోజుల్లో — సుఖం, సంతోషం, ఆరోగ్యం అన్నీ బాబు ముఖంలో కన్పిస్తూంటే, పిల్లలు పంచియిచ్చే ఆనందం, ఆత్మతృప్తి అన్నీ ఆస్వాదిస్తున్న సంతోషం అమ్మ ముఖంలో కన్పిస్తోంది !

ఫొటోలతోబాటుగా, తల్లి వ్రాసిన ఉత్తరం చూసింది. ఆ ఉత్తరంలో అంతా దిలీపు అల్లరి గురించే. చివరిలో — 'నీ పిల్లాడి అల్లరితో నేను చిక్కి సగం అయ్యానని మీ నాన్న అంటున్నారు. వీడిని పెంచడం నా తరం కాదమ్మా' అంటూ హాస్యంగా వ్రాసింది.

అది చదివిన విజయ కళ్ళు మెరిసాయి. బహుశా వాడి అల్లరి బాధ భరించలేక వాడిని దగ్గరకి పంపించేస్తుందేమో !

ఎంతసేపూ ఆ ఫొటోలు చూసుకుంటూనే గడిపేది విజయ, ఆ ఫొటోలను చూస్తుంటే వాడిని చూస్తున్నట్లే అన్పించేది.

విజయ వాలకం చూస్తుంటే మధూకి చాలా బాధగా అన్పించసాగింది. తల్లినుండి బిడ్డను వేరుచేసిన విజయతల్లి అతనికి చాలా దురాశాపరురాలిగా కన్పించింది. నిజానికి అతను కూడా తన కొడుకుని చూసి చాలా కాలమయింది. తన కొడుకు ఇల్లంతా సందడిగా తిరుగుతూ ఆడుతూ పాడుతూ ఉంటే చూడాలని అతనికి మరీ మరీ అన్పించసాగింది.

ఒకరోజు సాయంత్రం ఆఫీసునుండి రాగానే అన్నాడు మధూ — ''విజ్జీ! నా బట్టలు బ్రీఫ్‌కేస్‌లో సర్దు. నేను ఆఫీసు పనిమీద విజయవాడ వెలుతున్నాను.''

'విజయవాడ' అనేసరికి విజయ కళ్ళు సంతోషంతో మెరిసాయి.

హటాత్తుగా వచ్చిన అల్లుడిని చూసి విజయ తల్లి ఆశ్చర్యపోయింది.

''ఏమిటిలా — ఉత్తరం పత్రం లేకుండా ఊడిపడ్డారు.' అంది నవ్వుతూ. అక్కడ గడిపిన రెండురోజులూ బాబుని బాగా గమనించాడు మధూ. బాబు వాళ్ళ అమ్మమ్మకి బాగా చేరువ అయ్యాడు. ఆవిడ ఒక్కక్షణం కన్పించకపోతే ఇల్లంతా తిరుగుతూ వెతుక్కుంటాడు. ఎప్పుడూ ''అమ్మమ్మా, అమ్మమ్మా'' అంటూ ఆవిడ కొంగు పుచ్చుకు తిరుగుతూ ఉంటాడు.

''వీడితో నాకు ఒక్కక్షణం ఖాళీ ఉండదు'' అంది ఆవిడ మధూతో నవ్వుతూ. అలా అంటూంటే ఆవిడ ముఖం సంతోషంతో వెలిగి పోవటం గమనించాడు మధూ.

''నేను తప్పు చేయడం లేదు గదా'' అని ఎంతో ఆలోచించాడు. అతని మనస్సులో కొడుకు కోసం తపిస్తున్న విజయ ముఖం దీనంగా కన్పించింది.

చివరికి ధైర్యం చేసి అడిగేశాడు మధూ —

'నేను బాబుని కలకత్తా తీసుకు వెళతా నండీ' అని.

ఆ మాట వినగానే ఆవిడ ముఖం మాడి పోయింది.

''ఇప్పటికే వాడిని చాలా కాలం ఉంచేశాను. విజయ బాబుకోసం కలవరిస్తోంది'' అన్నాడు మధూ.

అల్లుడిని ఎదిరించలేకపోయింది ఆవిడ. పొంగి వచ్చే దుఃఖాన్ని ఆపుకోనడం చాలా కష్టంగా ఉంది ఆవిడకి.

''ఏరా, బాబూ ! అమ్మదగ్గరికి వెళ్దాం, వస్తావా ?'' మధూ బాబుని దగ్గరకు తీసుకుంటూ అన్నాడు.

''ఓ'' అన్నాడు బాబు తల గుండ్రంగా తిప్పుతూ. వాడికి అస్సలు క్రొత్త తెలీదు. ఈ రెండు రోజులలోనే తండ్రికి అలవాటయ్యాడు.

## సంక్రాంతిశోభ

పసిడి పంటల శోభ పాడిపశువుల శోభ
కలవారి లోగిళ్ళ కలిమి శోభ
రంగవల్లుల శోభ ప్రాంగణమ్ముల శోభ
గొబ్బి పూజలు ముద్దుగుమ్మ శోభ

గంగిరెద్దుల శోభ గ్రామవీధుల శోభ
మేలు కొలుపుపాట మిగుల శోభ
రచ్చబండల శోభ రాజకీయపు శోభ
కోడి పందెములాటకూడ శోభ

మంచు తెరలోన పూబంతి మించు శోభ
పడుచుగుండెల కోర్కెలు పండు శోభ
మనిషి ప్రతిశంటినను భోగిమంట శోభ
కాంతి వెల్లువై వచ్చె సంక్రాంతి శోభ

— తమ్మిశెట్టి రామారావు

విజయ తల్లి బాబుని గదిలోకి తీసుకుపోయి, వాటుగా ఏడవటం గమనించాడు మధూ

బాబు పట్ల ఆవిడ ప్రేమకి మధూ హృదయం ద్రవించిపోయింది ఈ వయస్సులో ఆవిడని అనవసరంగా ఏడ్పిస్తున్నానా అన్పించింది అతనికి

మళ్ళీ – బాబుకోసం విజయపడే తపన గుర్తుకు వచ్చింది మధూ బాబుని తీసుకుని ఊరికి వెళుతూంటే, విజయ తల్లి హృదయం దుఃఖభారంతో బరువెక్కింది ఆవిడ బాబుని ఎన్నిసార్లు ముద్దుపెట్టుకుందో లెఖ్కలేదు వాడిని గుండెలకు హత్తుకొని ఏడ్చింది

ఆవిడ దుఃఖాన్ని చూసిన మధూ గుండెను రాయి చేసుకున్నాడు

రైలు ప్రయాణం బాబుకి బాగా నచ్చింది రైలు కిటికీలో నుండి బయట వేగంగా కదిలే చెట్లూ, కొండలూ చూసి సంతోషంతో గంతలు వేశాడు

బాబుకి మాటలు బాగానే వస్తున్నాయి వాడి ముద్దు మాటలు వింటూంటే మధూకి చాలా ముచ్చటగా అన్పించాయి

మధూ చేతిలో బాబుని చూసిన విజయ సంతోషానికి హద్దులు లేవు వాడిని ఎత్తుకొని వాడి ముఖం అంతా ముద్దులతో ముంచెత్తింది బాబు మొదటిసారిగా ఇంట్లో అడుగుపెట్టాడు

''అమ్మయ్య ! ఇన్నాళ్టికి బాబు ఇంటికి వచ్చేశాడు '' మధూ హాయిగా నిట్టూర్చాడు

బాబు కాసేపు బాగానే ఆడుకున్నాడు కాస్సేపటికి వాడికి గుర్తుకు వచ్చింది ఇది ఇంతకు ముందు తను ఉన్న ఇల్లు కాదని

''అమా, అమ్మమ్మ ఏదీ ?'' అంటూ ఏడవటం మొదలు పెట్టాడు

''ఇది మా ఇల్లు కాదు అమ్మమ్మ ఇంటికి పోతా'' అంటూ నేలమీద పడి దొర్లుతూ ఏడవసాగాడు బాబు

వాడిని ఓదార్చేసరికి తాతలు దిగివచ్చారు

రెండు రోజులు గడిచాయి బాబు అప్పుడప్పుడూ 'అమ్మమ్మ, అమ్మమ్మ' అని అడుగుతూనే ఉన్నాడు విజయ వాడిని ఏమారుస్తూ కథలూ, కబుర్లూ చెప్పేది సాయంత్రం అయేసరికి వాడిని బయటికి షికారుకి తీసుకుపోయి రకరకాల బట్టలూ, బొమ్మలూ, బిస్కెట్లూ కొనిచ్చారు విజయ, మధూ

తరువాత రెండు రోజులు బాబు పైకి బాగున్నట్లే కన్పించాడు విజయా, మధూ వాడిని ఎంతో అపురూపంగా చూసుకుంటున్నారు 'ఆటల్లో పడ్డాడు ఇంక ఫరవా లేదు' అని వాళ్ళు అనుకుంటూ ఉండగానే, ఐదోరోజు బాబుకి ఒళ్ళు వెచ్చబడింది

విజయా, మధూ కంగారు పడుతూ డాక్టరుకి చూపించారు 'మామూలు జ్వరమే





నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు
''క్యాంపుకు'' – ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం నుండి సాయంత్రం 6–30 గం వరకు ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం నుండి రాత్రి 9 గం వరకు
డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,
సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, గుడివాడ-521301 ★ ఫోన్స్ 522 & 540




సరూప్ షేప్
మొటిమలు మచ్చలు మటుమాయము చేసి ఎల్లప్పుడు కలువలవలె కాంతివంతముగా చేయును

అమృత్ మలామ్

కాళ్లపగుళ్లు, పెదవుల పగుళ్లు శరీరము పగుళ్లను లేకుండా చేసి శరీరమును మృదువుగా వుంచును కాళ్ల పాయుట నివారించును
డిస్ట్రిబ్యూటర్స్:- శ్రీసత్యసాయి ఎంటర్‌ప్రైజెస్. విజయవాడ-1.
SUVARNA




జ్యోతి
డబల్ రిఫైండ్ వేరుశనగ నూనె
ఘుమ ఘుమలాడే కమ్మని వంటలకు చక్కటి రుచి కొరకు వంట నూనె

స్వచ్ఛమైన పరిశుద్ధమైన జ్యోతి డబల్ రిఫైండ్ వేరుశనగనూనె మీ వంటింటిని విడిచివెళ్ళని శాశ్వత అతిథి మంచి వంటలు ఎల్లకాలం మకాం వేస్తుంది
జ్యోతి 15 5 కేజీలలోనే కాక మీరు కోరుకున్న సైజులలో 4 కేజీలు 2 కేజీ లలో కూడా లభిస్తుంది
JYOTI
DOUBLE REFINED
GROUNDNUT OIL
తయారు చేయువారు ఆంధ్ర ఆయిల్ రిఫైనరీ ప్రొ కాంతిబదర్స్ కర్నూలు-518 001

# 'గోవు' ఎందుకు పూజనీయమైనది?



భారత సంస్కృతిలో గోవు స్థానము కడు పూజ్యమైనది గోవుని చాలమంది తల్లితో పోల్చి 'గోమాత' అంటారు కారణం గోవు వలన మానవుడు అనేక లాభాలు పొందుతున్నాడు

గోమయంతో అలికిన లేక కళ్ళాపు చల్లిన ప్రదేశాల్లో పాము, తేలు లాంటి విషజంతువులు రావు ఆవుపేడలో అతి సూక్ష్మ రూపంలో రేడియం ఉంటుంది అందువలన విషజీవులు ఆవుపేడ వాసనకు రావు యజ్ఞయాగాది క్రతువులలో 'శుద్ధి' ప్రక్రియ గోమయంతో ప్రారంభమౌతుంది

గోమూత్రం క్రిమి సంహారిణి, ఇళ్ళల్లో చల్లినందువలన అంటువ్యాధులు రావు వేప ఆకు, పసుపు మెత్తగా నూరి గోమూత్రంలో కలిపి శరీరానికి పట్టించి స్నానం చేస్తే గజ్జి, దురద లాంటి చర్మవ్యాధులు ఇట్టే నయమైపోతాయి గోమూత్రంతో కళ్ళు కడుగుకుంటే అనేక రకాలైన కంటి జబ్బులు నయమౌతాయి 'కండ్ల కలక' లాంటి జబ్బులు అసలు రావు

గోక్షీరం రక్తవృద్ధి నిస్తుంది అనేక వ్యాధులకు మందు గోమూత్రం, గోక్షీరం కలిపి త్రాగితే క్షయ మున్నగు దీర్ఘకాలిక జబ్బులు నయమౌతాయి 'కఫము' తెగిపోతుంది

ప్రాయశ్చిత్తమునకు 'పంచగవ్య' సేవనము ప్రథమ ప్రక్రియ కూడ!

ఇన్ని ఉపయోగాలు కల 'జీవి' కనుకనే ఆవుని భారతీయులు చాల పవిత్రంగ చూస్తారు 'వాల్మీకి' యుద్ధకాండలో రావణునిచే ''గోవులు సర్వ భాగ్యాలకు నిలయాలు'' అని పలికిస్తాడు—

విద్యతే గోషు సంపన్నం,
విద్యతే బ్రాహ్మణే దమః।

వేదవ్యాసుడు అనేక పురాణాల్లో గో మహాత్మ్యమును వివరిస్తాడు శుభప్రద జీవనము కొఱకై నిత్యం 'గో ప్రదక్షిణ' చేయాలని మహాభారతములో అనుశాసనిక పర్వములో, దాన ధర్మ పర్వమునందు బృహస్పతి దేవేంద్రునకుపదేశిస్తాడు—

మా తర స్సర్వ భూతానాం
గావ స్సర్వ సుఖప్రదాః।
వృద్ధి మా కాంక్షతా నిత్యం
గావ కార్యాః ప్రదక్షిణాః॥

అంతే కాదు, 'గో పూజ' చేసిన వారికి 'శతక్రతువులు' చేసిన పుణ్యఫలం లభిస్తుందంటాడు —

ఏకే నైవచ భక్తేన యః క్రీత్వా గాం ప్రయచ్ఛతి
యావన్తి తస్యా రోమాణి సంభవంతి శతక్రతో
తావత్ ప్రదానాత్ నగనాం ఫల మాప్నోతి శాశ్వతమ్॥

ఫొటో, వ్యాసం

—కేప్టెన్ షేక్ మౌలాలీ

---

# ప్రేమపాశం

వాతావరణం మార్పువల్ల వచ్చింది' అన్నాడు డాక్టరు

తర్వాతి రోజుకి జ్వరం బాగా పెరిగింది అంత జ్వరంలో కూడా బాబు 'అమ్మమ్మ, అమ్మమ్మ' అని కలవరించసాగాడు

వారం రోజులయినా జ్వరం తగ్గకపోయే సరికి విజయ భయపడి పోయింది ఈ వారం రోజులలో బాబు చిక్కి శల్యమయ్యాడు

విపరీతమైన జ్వరంతో ఒళ్ళుతెలియకుండా పడి ఉన్న బాబుని చూస్తే విజయకి దుఃఖం ఆగలేదు

ఒకరోజు డాక్టరు 'బాబు కలవరిస్తున్నాడేమిటి? ఎవరికోసమైనా బెంగపెట్టుకున్నాడా? వారిని పిలిపించండి' అన్నాడు

గబగబా చొక్కా వేసుకుని వెళ్తున్న మధూని ఆపింది విజయ 'ఎక్కడికి వెళ్తున్నారు' అంటూ

'మీ అమ్మని రమ్మని ఫోన్ చేస్తా' అన్నాడు మధు

'ఒద్దు మనమే బాబుని తీసుకు వెళదాం' అంది విజయ

'విజయా' ఆశ్చర్యంగా చూశాడు మధూ

'అవునండీ వాడికి అమ్మ దగ్గరే బాగుంది అక్కడ ఎంత ఆరోగ్యంగా ఉండేవాడో! వాడిని అమ్మ దగ్గరే ఉంచుదామండీ వాడు సుఖంగా ఉంటే నా కంతే చాలు'

అప్పటిదాకా ఆపుకున్న విజయ మధూ గుండెలమీద వాలి భోరుమని ఏడవసాగింది

'అయితే త్వరగా బట్టలు సర్దు! ఈ కోరమండల్‌ని ఎలా అయినా అందుకోవాలి' అన్నాడు మధూ

ఇద్దరూ గబగబా ప్రయాణానికి సిద్ధమయ్యారు

ఇంతలో 'టెలిగ్రాం' అంటూ వచ్చాడు పోస్ట్‌మాన్

'మదర్ సీరియస్ స్టార్ట్ యిమ్మీడియట్లీ' అన్న టెలిగ్రాం చూసుకొని, 'ఏమండీ, మనం పాపం చేశామండీ, వాళ్ళిద్దరినీ విడదీసి' అంటూ ఏడుస్తున్న విజయని చెయ్యి పట్టుకొని, బాబుని భుజంమీద వేసుకొని రైల్వేస్టేషన్ వైపు దారి తీశాడు మధూ